# కదిలిన జనం

- గ్రామాల నుంచి పెద్దఎత్తున సీఎం సభకు..



గంభీరావుపేట: గజసింగవరం నుంచి కేసీఆర్ సభకు తరలివెళ్తున్న కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు





ముస్తాబాద్: ప్రజా ఆశీర్వాద సభకు తరలి వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు, గంభీరావుపేట: గోరంటాల నుంచి తరలివెళ్తున్న జడ్పీటీసీ, మండలాధ్యక్షుడు, సెస్ డైరెక్టర్, నాయకులు

జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ మండల, గ్రామ శాఖల ఆధ్వర్యంలో సబ్బండవర్గాల ప్రజలు ప్రత్యేక వాహనాల్లో సీఎం బహిరంగ సభకు తరలివెళ్లారు. పలు గ్రామాల్లో పటాకులు కాల్చి, వాహనాల ర్యాలీలతో సీఎం సభకు బయలుదేరారు. సభకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ బీఆర్‌ఎస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎల్లారెడ్డిపేట నుంచి..

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 17: బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొండాపురం బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మామిండ్ల తిరుపతిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు ఉత్సాహంగా సభకు బయలు దేరారు.

### వీర్నపల్లి నుంచి..

వీర్నపల్లి, అక్టోబర్ 17: జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్ మండల కేంద్రంలో వాహనాల ర్యాలీని ప్రారంభించారు.

### ముస్తాబాద్ నుంచి..

ముస్తాబాద్, అక్టోబర్ 17:మండలం నుంచి ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, రైతు బంధు సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు, సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్, వివిధ సంఘాల నాయకులు ఉన్నారు.



ముస్తాబాద్: పోతుగల్ సీఎం సభకు తరలి వెళ్తున్న నాయకులు, ప్రజలు



వేములవాడ రూరల్: ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్‌ఎస్ నాయకులు

### గంభీరావుపేట నుంచి..

గంభీరావుపేట, అక్టోబర్ 17: మండలం నుంచి కేసీఆర్ సభకు వేలాదిగా తరలి వెళ్లామని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్ తెలిపారు. గజసింగవరం, రాజేశ్వర్‌రావునగర్ నుంచి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు ఆటో నడుపుతూ ర్యాలీగా చేరుకున్నారు. ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, ఆర్బీఎస్ కన్వీనర్ రాజేందర్, వైస్ ఎంపీపీ దోసల లత ఉన్నారు.

### వేములవాడ నుంచి..

వేములవాడ రూరల్, అక్టోబర్ 17 : వేములవాడ, వేములవాడ రూరల్ మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. ఇక్కడ జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, గోస్కుల రవి తదితరులు ఉన్నారు.

### కోనరావుపేట నుంచి..

కోనరావుపేట, అక్టోబర్ 17: బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో ఆశీర్వాద సభకు మండల నాయకులు తరలివెళ్లారు. సెస్ వైస్ చైర్మన్ దేరకొండ తిరుపతి, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్పం జీవన్‌గౌడ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గోగు ప్రతాపరెడ్డి, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు గంగసాని రమణారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.



సిరిసిల్ల రూరల్: ఇందిరమ్మ కాలనీ నుంచి బస్సులో సభకు తరలివెళ్తున్న మహిళలు



ఎల్లారెడ్డిపేట: దుమాల నుంచి సిరిసిల్లకు తరలివెళ్తున్న ప్రజలు, నాయకులు





కోనరావుపేట: గొల్లపల్లిలో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గోపు పరశురాములు: ధర్మారం నుంచి సభకు తరలివెళ్తున్న మహిళలు, నాయకులు

## నర్మాలలో సివిల్ సర్వెంట్లు



నర్మాలలో పల్లె దవాఖానను పరిశీలిస్తున్న సివిల్ సర్వెంట్లు

గంభీరావుపేట, అక్టోబర్ 17: యూపీఎస్సీ సెంట్రల్ సివిల్ సర్వెంట్లు మంగళవారం నర్మాలను సందర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సివిల్ సర్వెంట్లు క్షేత్ర స్థాయిలో సర్వే చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడబోయిన రాజు, ఎంపీడీవో శ్రీనివాస్, సివిల్ సర్వెంట్లు జటిన్ కుమార్ యాదవ్, టాపామే మండల్, అంబుజ్ తోమార్, జై ప్రకాశ్‌కుమావత్, రాహుల్ ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 17: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు బొప్పాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-17 బాలబాలికల పోటీలు సోమవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో జరుగగా చల్ల సాహితి, ముత్యాల శ్రీహర్ష, ముత్యాల మనోజ్, అల్లె మనోజ్ ఎంపికయ్యారన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 19 నుంచి 22 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని చెప్పారు.

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు



బతుకమ్మలతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

గంభీరావుపేట, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు కలసి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడారు. అనంతరం నమాజ్ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్‌నాయక్, అధ్యాపకులు శ్రీధర్, శ్రీనివాస్, వెంకన్న, నాంపల్లి, గజానంద్, పాపారావు, కవిత, సంతోష, సుమలత, భాను, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు



పోతుగల్‌లో భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ముస్తాబాద్, అక్టోబర్ 17: పోతుగల్‌లో దేవీశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఇక్కడ సర్పంచ్ తన్నీరు గౌతంరావు, ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపురావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సురేందర్‌రావు, మాజీ సర్పంచ్ ద్యావతి పండరి, బాల్‌నర్సు, విశ్వనాథం, పారిపెల్లి శ్రీనివాస్, రాజేందర్‌రావు, చంద్రశేఖర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.